జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజాల కోసం
నిజామాబాద్
సోమవారం 16 డిసెంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :04

## నిజామాబాద్ ఏమ్మేల్సి కల్వకుంట్ల కవిత ను కలిసిన బినోల సోసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా నాళేశ్వర్ గ్రామానికి చేందిన సోసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు తాన పుట్టిన రోజు సందర్బంగా తాను ఎంతగానో ఆబిమనించే అభిమాన నాయకురాలు కల్వకుంట్ల కవిత ను హైదరాబాద్ లోని తమ నివాసంలో కుటుంబ సమేతంగా కలిసి ఆశిర్వదం తిసుకున్నా అన్నారు,ఆనంతరం తిరుపతి ప్రసాదాన్ని కవితకు ఆందజేసాన్నారు ,ఈ సందర్బంగా కవితక్కే నా నాయకురాలు ఆని ఆమే తోనే నా రాజకియ జీవిత ప్రయాణమని అన్నారు



## వసతి గృహాలలో మౌలిక సౌకర్యాల పైన
# ప్రభుత్వం దృష్టి పెట్టాలి

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**
**వసతి గృహ విద్యార్థులకు చెల్లించే మెస్ ఛార్జిలలో**
**సగం వాటా కేంద్ర ప్రభుత్వానిదే.**
**మురికి కుపాలుగా ఉన్న సంక్షేమ హాస్టల్ లో**
**కనీస మౌలిక సౌకర్యాల కల్పనకు**
**రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.**




ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ జిల్లా కేంద్రం న్యాల్కల్ రోడ్డు లోని పీఎఫ్ ఆఫీస్ పక్కన ఉన్న ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని నిజామాబాదు లిఅర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అడిషనల్ కలెక్టర్ అంకిత్ గారితో కలిసి సందర్శించడం జరిగింది.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గతంలో అర్బన్ లో వసతి గృహాలను సందర్శించిన సమయంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని సాలి సాలని మెస్ ఛార్జిల వాళ్ళ విద్యార్థులు నష్టపోతున్నారని మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేయడం జరిగిందని, అందుకు అనుగుణంగా ఈ రోజు రాష్ట్రప్రభుత్వం వసతి గృహాల డైట్ చార్జీలు 40% పెంచడం అభినందించదగ్గ విషయమే అయినా ప్రస్తుతం ఉన్న నిత్యావసర ధరలకు అనుగుణంగా ఇంకో 20% పెంచే పునరాలోచన రాష్ట్ర ప్రభుత్వం చేయాలనీ విజ్ఞప్తి చేసారు.గత ప్రభుత్వం హయాంలో సంక్షేమ హాస్టల్ల పరిస్థితి మురికి కుపాలుగా మారాయి అని, పురుగుల అన్నం తినాల్సిన పరిస్థితి ఉందని నేటికీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కూడా ఎటువంటి మార్పు లేదని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో ఆహారకల్తీతో అనేక మంది విద్యార్థులు హాస్పత్రుల పాలు కావడం జరిగిందని,అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. నిజామాబాద్ అర్బన్ లో ఉన్న వసతి గృహాలలో సరైన మౌలిక వసతులు లేవని విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని, మౌలిక వసతుల కల్పనకు రాష్ట్రప్రభుత్వం తగిన నిధులు విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు.వసతి గృహ విద్యార్థులకు బుక్స్ లేవని వార్డెన్, విద్యార్థులు ఎమ్మెల్యే గారికి తెలుపగ తన ట్రస్ట్ ధ్వరా బుక్స్ అయ్యే మొత్తాన్ని చెల్లిస్తాని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్, హాస్టల్ ఉపాధ్యాయులు, బీజేపీ కార్పొరేటర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నందిపేట్ ఎస్సైని కలిసిన దేవిదాస్ గౌడ్

**ప్రజాజ్యోతి, నిజామాబాద్ బ్యూరో :** నందిపేట్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన చిరంజీవిని డిసిసి డెలిగేట్ సామల దేవిదాస్ గౌడ్ కలిసారు. ఆదివారం ఎస్సైకి శాలువా పూలమాలతో సత్కరించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకుడు చిక్కెల జలయ ఉన్నారు.




## గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఇంచార్జీ పోలీస్ కమీషనర్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**గ్రూప్- 2 మొదటి సేషన్స్ పరీక్ష నేపద్యంలో పరీక్ష కేంద్రాలను నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమీషనర్ సి. హెచ్. సింధూశర్మ ఆద్వర్యంలో పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి పలుసూచనలు చేశారు. 63 పరీక్షా కేంద్రాలలో ప్రశాంతంగా ఈ పరీక్ష కొనసాగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ను అమలు చేస్తూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి, అదనపు పోలీస్ కమీషనర్ ( ఎ.ఆర్ ) శంకర్ నాయక్, ఎ.సి.పిలు సి.ఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అగ్రనేత్రలను కలిసిన డొంకేశ్వర్ కాంగ్రెస్ నాయకులు



**ప్రజాజ్యోతి,నిజామాబాద్ బ్యూరో :** డొంకేశ్వర్ మండల కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణరావు , బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ లను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా డొంకేశ్వర్ లిఫ్ట్, ధాత్తాపూర్ లిఫ్ట్, మారంపల్లి ఎత్తిపోతల పథకాలకు నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. దీనికి వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అగ్రనేతలను కలిసిన వారిలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంట ఇంద్రుడు, నూత్ పల్లి లిఫ్ట్ చైర్మన్ భోజారెడ్డి,దత్త పూర్ లిఫ్ట్ చైర్మన్ వెంకట రమణ, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు భూమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు



**ప్రజాజ్యోతి, నిజామాబాద్ సిటి:** డిసెంబర్ 17 పెన్షనర్స్ దినోత్సవం సందర్భంగా ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో ఆదివారం పెద్ద ఎత్తున ఆటల పోటీలను నిర్వహించారు. పురుషులకు మల్లు స్వరాజ్యం ట్రస్ట్ భవన్ నందు మహిళలకు సి ఎస్ ఐ చర్చి కాంపౌండ్ నందు ఆదివారం జరిగిన ఆటల పోటీలను జిల్లా గౌరవాధ్యక్షులు శాస్త్రుల దత్తాత్రేయ రావు ప్రారంభించారు .చర్చి కాంపౌండ్ లోమహిళల కోసం జరిగిన ఆటల పోటీలను ఉపాధి శిక్షణ శాఖ మాజీ జిల్లా అధికారి డి లక్ష్మీనారాయణ ప్రారంభించారు. స్కిల్ గేమ్స్ అయిన ఇండియన్ టాగ్ ,బకెట్ అండ్ బాల్,వాటర్ కాయన్,పాసింగ్ బాల్,లూడో,ఫాస్ట్ వాకింగ్,చెస్ తదితర పోటీలను దిగ్విజంగా నిర్వహించి విజేతలను ప్రకటించారు. మహిళలలో క్రీస్తు కుమారి,స్వర్ణలత,పద్మలత,పద్మ కుమారి గెలుపొందారు. రిటైర్డ్ ఉద్యోగులు,హమీరుద్దీన్,లక్ష్మీనారాయణ,సాయి రెడ్డి,అంసోజీ రావు, మేఘరాం, మధుసూదన్,కాలింగ్ బాస్కెట్లో,రాధాకృష్ణ తదితరులు గెలుపు పొందారు. హమీరుద్దీన్, ల క్ష్మీనారాయణ,సాయి రెడ్డి,అంసోజీ రావు,మేఘరాం, మధుసూదన్,కాలింగ్ బాస్కెట్లో రాధాకృష్ణ తదితరులు గెలుపు పొందారు.



# విశ్రాంత ఉద్యోగుల క్రీడా పోటీలను ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్






**ప్రజాజ్యోతి,నిజామాబాద్ సిటి:** నిజామాబాద్ నగరంలోని ఖలీల్ వాడిలో గల విశ్రాంతి ఉద్యోగుల భవనంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం వారు నిర్వహించిన నిజామాబాద్ జిల్లా స్థాయి ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల క్రీడా పోటీలను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో విశ్రాంత ఉద్యోగుల పాత్ర కీలకమైందన్నారు. వారు అందించిన సేవలను కొనియాడారు. విశ్రాంతి ఉద్యోగుల క్రీడా పోటీల ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బిన్,జిల్లా అధ్యక్షులు మామిడ్యాల రవీందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి భోజ గౌడ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్ కార్ లక్ష్మి నారాయణ, రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# అస్తిత్వ అవస్థల్లో ఆదివాసీలు




తెలంగాణలో, రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ భూభాగం 17,352 చదరపు కి.మీ. ఉంది. అందులో కోయ, గోండు, కొలాం, పర్ధాన్, తోటి, ఆంధ్, నాయక పోడ్, చెంచు, మన్నేవార్, కొలవార్ లాంటి ఆదిమ తెగలు దట్టమైన అడవులలో, గోదావరి, కృష్ణ నదీ పరివాహక ప్రాంతాల్లో నివాసం ఉంటున్నాయి. అందులో సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ)లు ఉట్నూరు (అదిలాబాద్) ఏటూరు నాగారం (ములుగు) భద్రాచలం (భద్రాద్రి కొత్తగూడెం) మన్ననూరు (నాగర్ కర్నూల్)లలో ఆదివాసుల అభివృద్ధి కోసం పనిచేస్తున్నాయి. ఇవి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కలయికలో గిరిజన అభివృద్ధి కోసం 1976లో దేబర్ కమిషన్ సూచించిన విధంగా ఏర్పడిన సంస్థలు. వీటికి స్వయంప్రతిపత్తి అధికారాలు, ప్రత్యేక నిధులు, విధి విధానాలతో ఈ భూభాగంలో జీఓ 57 ప్రకారం సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ అమలులో ఉంటుంది. ప్రభుత్వ జనరల్ చట్టాలు జీవోలు ఈ ప్రాంతంలో చెల్లవు. ఈ షెడ్యూల్ ప్రాంతపు భూభాగం ప్రత్యేకంగా పరిపాలించాల్సిన ప్రాంతమే కానీ ఆ పరిస్థితులు లేవు. ఆదివాసీలకు ఐటీడీఏ ద్వారా అందించాల్సిన పరిపాలన చిన్న జిల్లాల ఏర్పాటుతో కలెక్టర్ పరిధిలోకి వెళ్లిపోయింది. ఐటీడీఏల ప్రాంతాలు 6 జిల్లాలుగా విడిపోయి గిరిజన అభివృద్ధికి ఏమైనా చేయాలి అంటే ఆరు జిల్లా కలెక్టర్ల అనుమతి అవసరం అయి, ఏజెన్సీ ప్రాంతం స్వరూపం పరిపాలనాపరంగా మారిపోయింది. ఈ పరిస్థితి రావద్దు అని గతంలో జిల్లాల పునర్విభజన సందర్భంలో ఆదివాసీ ప్రాంతాలకు ప్రత్యేక జిల్లాలు అడిగినా కానీ రాజకీయ కుట్రలతో ఆదివాసీ భూభాగాలను కుక్కలు చింపిన ఇస్తరి చేశారు. గోండులు 6 జిల్లాలుగా, కోయలను 8 జిల్లాలుగా విభజన చేసారు. ఇక్కడి అధికారులు ఐటీడీఏ పరిధిలో కాకుండా కలెక్టర్ పాలనలో ఏజెన్సీ చట్టాలను పూర్తిగా ఉపేక్షిస్తున్నారు. నాడు 32 సెక్టార్లతో కళకళలాడిన ఐటీడీఏ నేడు బోసిపోయింది. ఒకనాడు 100 కోట్ల బడ్జెట్ ఉండేది, నేడు ఐదు కోట్లకు దిక్కులేనిస్థితి. సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ ప్రకారం పరిపాలన, న్యాయవ్యవస్థ అంతా కూడా ప్రాజెక్టు అధికారి కంట్రోల్లో పనిచేయాలి కానీ, ఆ పరిస్థితి లేదు.షెడ్యూల్ 5(1) ప్రకారం ఈ ప్రాంత ఉద్యోగాలన్నీ రాజ్యాంగంలో ఆర్టికల్ 342 అనుసరించి 1950 కన్నా ముందు షెడ్యూల్ ప్రాంతంలో స్థిరనివాసం కలిగిన తెగలకి ఇవ్వాలి. దీని ఆధారంగా 29 శాఖలకు 29 రకాల జీఓలను చేస్తూ 155 రకాల ఉద్యోగాలను ఈ ప్రాంతంలో షెడ్యూల్ ట్రైబ్‌కు రిజర్వ్ అయ్యాయి. షెడ్యూల్ ప్రాంతంలో ఖాళీలను గుర్తించి నోటిఫికేషన్ వేసి, ఏజెన్సీ ప్రాంతంలో ఐటీడీఏనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ నిర్వహించాలి, ఉద్యోగస్తుల బదిలీలు, ప్రమోషన్లు ఇక్కడే చేయాలి, ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ ద్వారా విద్య సంరక్షణ చేయాలి. తెలంగాణ రాష్ట్రం వచ్చేవరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇదే విధానం కొనసాగింది. కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కి రాష్ట్రవ్యాప్తంగా నోటిఫికేషన్ అప్పజెప్పడం, స్వయం ప్రతిపత్తి కలిగిన ఇంకా కొన్ని శాఖలకు అప్పచెప్పటం మూలంగా ఆ సంస్థలు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న షెడ్యూల్ ప్రాంత జీఓలను పరిగణనలోకి తీసుకోవటం లేదు. కొత్తగా వచ్చిన జోనల్ విధానంలో జీఓ 317 ప్రకారం ప్రతిశాఖ ఏజెన్సీ ప్రాంత జీవోలను పరిగణలోకి తీసుకోకుండా జనరల్ నోటిఫికేషన్ ఇవ్వడంతో షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీలకు రావాల్సిన ఉద్యోగాలన్నీ మైదాన ప్రాంత వాసులకి పోతున్నవి.ఆదివాసీ వర్సెస్ లంబాడీ సమస్య ఇంకా అలానే ఉంది. అసంఖ్యాక లంబాడీలు మహారాష్ట్ర (బీసీ), ఛత్తీస్‌గఢ్ (ఎస్సీ), కర్ణాటక(ఎస్సీ), రాజస్థాన్(ఓసీ)ల నుంచి లక్షలాదిగా వలసలు వచ్చి ఆదివాసీల రిజర్వేషన్లను దోచుకుంటున్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, రంగాల్లో వీరి కారణంగా ఆదివాసీలకు అన్యాయం జరుగుతోంది. ఇటీవల సుప్రీంకోర్టు ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ రాష్ట్రాలు చేసుకోవచ్చు అని తీర్పు ఇచ్చింది. కానీ, వర్గీకరణకు ఆదివాసీలు సుముఖంగా లేరు. ముందుగా లంబాడి అక్రమవలసలని నిర్ధారణ చేయటం కోసం ఒక కమిషన్ నియమించి, వాస్తవాలను తేల్చాలి. నల్లమలలో చెంచులది దీనగాథ. చెంచులకు ఇల్లు లేని, గ్రామాలకు హోదా లేని పరిస్థితి. సరైన రోడ్లు, వైద్యం, విద్య, కరెంటు లేవు. చెంచు పెంటలకు ప్రత్యేక గ్రామ గుర్తింపు లేదు.

ఆదివాసీ ప్రాంతాలనుంచి గోదావరి నీటి దోపిడీ యథేచ్ఛగా సాగిపోతోంది. దేవాదుల, తుపాకుల బ్యారేజిల నుండి మైదాన ప్రాంతాల్లోని పదమూడున్నర లక్షల ఎకరాలకు నీరు తరలించుకుపోయారు కానీ గోదావరి ఒడ్డున ఉన్న ఆదివాసీలకు చుక్క తాగునీరు లేదు, ఎకరం పంటకు సాగునీరు లేదు. ఆదివాసీలు నేటికీ వర్షాధార పంటలపైనే ఆధారపడి జీవించాల్సి వస్తున్నది.

# అపర శక్తి అపర దయామయి వారాహి మాత

### వారాహి మాత దేవాలయ నిర్మాణ అంకురార్పణ వృక్షోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్







**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో :** అపర శక్తి అపర దయామయి వారాహి మాత అని నిజామాబాద్ లో శ్రీ వారాహి మాత దేవాలయం అంకురార్పణ చేయడం సంతోషమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ అన్నారు. ఆదివారం నగరంలోని అమ్మ నగర్ అమ్మ వెంచర్ లో నూతనంగా శ్రీ వారాహి మాత దేవాలయం అంకురార్పణ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం వృక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అపర శక్తి అపర దయామయి అయిన వారాహి మాత ఆలయము నిజామాబాద్ నగరంలో మొట్టమొదటి ఆలయం కాబోతోందని అన్నారు. ఈ ఆలయ ప్రాంగణానికి సహకరించిన అమ్మ వెంచర్ కమిటీ సభ్యులు అధ్యక్షులు నరేష్ కు, కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఆలయ నిర్మాణం సంకల్పము అమ్మవారి అనుగ్రహము ఈ ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చినటువంటి మా ఆప్త మిత్రుడు మంచాల జ్ఞానేందర్ స్వామి ప్రత్యేకమైన ధన్యవాదాలు అని, వారాహి మాత అమ్మవారి ఆలయం ఇందూరు నగరంలోనే ప్రత్యేక ఆలయంగా పేరుంది, భక్తులకు కొంగుబంగారంగా నిలవాలన్నారు. ఫిబ్రవరి 10 వ తేదీన శ్రీ హంపి పీఠాధిపతి చేతులమీదుగా భూమి పూజ కార్యక్రమము జరుగుతుందని గుర్తు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ వెంచర్ కమిటీ సభ్యులు, హార్ట్ ఫుల్ యువర్ వాకింగ్ టీం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బిగ్ బాస్ సీజన్ 8' విన్నర్ నిఖిల్




బిగ్ బాస్ తెలుగు సీజన్ 8 విన్నర్‌గా నిఖిల్ నిలిచాడు. ఉత్కంఠ భరితంగా సాగిన ఈ గ్రాండ్ ఫినాలేలో నిఖిల్ విన్నర్‌గా నిలవగా, రన్నర్‌గా గౌతమ్ రెండో స్థానం సొంతం చేసుకున్నాడు. నాగార్జున విన్నర్‌ని అనౌన్స్ చేశారు. విన్నర్ అయిన నిఖిల్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చేతుల మీదుగా బిగ్ బాస్ సీజన్ 8 ట్రోఫీని అందుకున్నారు. ట్రోఫీతో పాటు రూ. 55 లక్షల క్యాష్ ప్రైజ్, మారుతి సుజుకీ కారుని నిఖిల్ గెలుచుకున్నారు.

# బాపూజి వచనలయం పాలకవర్గం ఎన్నికలలో ఆక్రమాలు జరిగాయి

### బాపూజీ వచనాలే వచనాలయ పరిరక్షణ సమితి నేతలు




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** బాపూజీ వచనాలయం పాలకవర్గం ఎన్నికలు అసెంబ్లి ఎన్నికలను తలపించాయని, లిక్కర్ కాంట్రాక్టర్లు విచ్చలవిడిగా అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఒకే ఇంట్లో 20 ఓట్లు ఇంకో ఇంట్లో 10 ఓట్ల లెక్కన దొంగ ఓట్లు నమోదు చేశారని బాపూజీ వచనాలయం పరిరక్షణ సమితి నేతలు ఆరోపించారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో బాపూజీ వచనాలయ పరిరక్షణ సమితి కన్వీనర్ కోనేరు సాయికుమార్ అధ్యక్షతన ఆదివారం జరిగిన ఈ సమావేశంలో సిపిఎం పార్టీ కార్యదర్శి రమేష్ బాబు , సిసిఐ జిల్లా కార్యదర్శి ఓమయ్య, సిపిఐఎంఎల్ న్యూ డేమోక్రసీ శివ లు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో జిల్లా కేంద్రం నడిబొడ్డులో ఉన్నాయి వచనాలయన్నీ కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. వచనాలయంలో వీరు అక్రమాలకు పాల్పడుతున్నారని వీరికి వ్యతిరేకంగా పోరాటంలో ప్రతి కార్యక్రమంలో కలిసి పోరాడుతాం అన్నారు. గతంలో దోమకొండ సంస్థానం నుండి విలువైన పుస్తకాలను ఈ యొక్క బాపూజీ వచనాలయానికి దానంగా ఇవ్వడం జరిగిందని అవి దాదాపు 30?వేల పుస్తకాలుగా ఉంటాయని తెలిసిందని అన్నారు. ఇంత విలువైన ఈ బాపూజీ వచనాలయ కొంతమంది తమ గుప్పెట్లో పెట్టుకోవడానికి ఎందుకు ఇంత అష్ట కష్టాలు పడుతూ ఎన్నికల్లో ఇతరులు పోటీ చేయించకుండా ఐదు సంవత్సరాలు మూడు సంవత్సరాలు అంటూ నిబంధనలు ఎందుకు పెడుతున్నారు దీని వెనుక మతలవేందో ప్రజలకు తెలియజేయడంలో పరిరక్షణ సమితి చేసే పోరాటంలో మేం కూడా భాగం పంచుకుంటామని తెలిపారు. పౌర హక్కుల సంఘం నాయకులు ప్రముఖ న్యాయవాది ఆల్గోట్ రవీందర్ మాట్లాడుతూ ప్రజలు ఇంతవరకు ఈ బాపూజీ వచనాలయం లో ఏం జరుగుతుందో తెలియదని కానీ ఎన్నిక ద్వారా ప్రజలకు పట్టణ ప్రజలకు వాస్తవాలు కొన్ని బయటకు వస్తున్నాయని పూర్తి వాస్తవాలు బయటకు రప్పించి ఈ వచనాలయాన్ని పేద ప్రజలకు పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం వెళ్లే వారికి ఉపయోగపడేటట్లు చేయాలనిఅన్నారు. పిడిఎస్ యూ విద్యార్థి నాయకుడు గణేష్ మాట్లాడుతూ గతంలో ఖలీల్ వాడి గ్రౌండ్ కోసం విద్యార్థులు సిటిజన్స్ కమిటీ కోలేరు సాయికుమార్ నాయకత్వంలో పోరాడిందని ఇప్పుడు కూడా ఈ బాపూజీ వచనాల కోసం స్థలం కోసం అవినీతిపరులకు వ్యతిరేకంగా కబ్జాదారులకు వ్యతిరేకంగా విద్యార్థులం అండగా ఉంటామని తెలిపారు.

# బాపూజీ వచనలయానికి అభివృద్ధి కి సహకరించాలి

### ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసిన నూతన కమిటీ



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** బాపూజీ వచనలయానికి అభివృద్ధి కి సహకరించాలని రూరల్ శాసనసభ్యులు భూపతిరెడ్డి ని, ఉర్దూ అకాడమీ చేర్మెన్ తాహేర్ బిన్ హందన్ ను బాపూజీ వచనలయ అధ్యక్షులు గడ్డం భక్తవత్సలం నేతృత్వంలో ఆదివారం నూతన కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలసి సన్మానించారు ఈ సందర్భంగా రూరల్ శాసనసభ్యులు మాట్లాడుతూ బాపూజీ వచనలయానికి పూర్వ వైభవం తీసుకురావలన్నారు ఎంతో మంది విద్యార్థులు బాపూజీ వచనలయం లో చదువుకొని ఉన్నత స్థాయి లో ఉన్నారన్నారు. విద్యార్థుల కు అన్నిరకాల బుక్స్ అందుబాటులో ఉంచాలని కమిటీ సభ్యులకు కోరారు. విద్యార్థుల భవిష్యత్తు అలోచించి మెరుగైన వసతులు కల్పించి వారికీ మీరంతా ఉన్నత రంఘం లో ఉండానికి ప్రోత్సహించాలని కోరారు. ఉర్దూ అకాడమి చేర్మెన్ తాహేర్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల చరిత్ర కల్గిన బాపూజీ వచనలయానికి నగర ప్రజలు,ప్రజా ప్రతినిధులు అభివృద్ధి కి సహకరించాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీ వారు అభివృద్ధి కి అడుగులేస్తూ త్వరలోనే నూతన భవనాన్ని పూర్తి చేసి నూతన సౌకర్యాలతో కూడిన లైబ్రరి ని అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ సందర్బంగా అధ్యక్షులు గడ్డం భక్తవత్సలం మాట్లాడుతూ లైబ్రరిని అన్ని రకాల నూతన టెక్నాలజీ తో విద్యార్థుల కు అందుబాటులో వచనలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి మీసాల సుధాకర్ రావు,కోశాధికారి బి. గంగాధర్ రావు,ఉపాధ్యక్షులు భవంతి దేవిదాస్,సంయుక్త కార్యదర్శి సాంబయ్య,సభ్యులు లక్కం రెడ్డి, జగన్,ఆమంద్ విజయ్,పుల్గం హనుమండ్లు,అరేట్టి లక్ష్మి నారాయణ,గందరి మహిపాల్ రెడ్డి,ప్రతాప్ రుద్ర,గోవింద్ ప్రసాద్ జవర్ పాటి అనిల్ రెడ్డి,మహ్మద్ ఖాయ్యూం,తదితరులు పాల్గొన్నారు.



# యువి హెూటల్ మేనేజ్ మెంట్ ఆఫ్ కాలేజ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**ప్రజా జ్యోతి నిజామాబాద్ బ్యూరో:** జిల్లా కేంద్రంలోని గంగాస్తాన్ ఫేస్ -1లో యువి హెూటల్ మేనేజ్ మెంట్ ఆఫ్ కాలేజ్ ను ఆదివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైనా లాంటి పెద్ద దేశాలు వివిధ వ్యాపార వాణిజ్య సమూహాలతో పాటు హెూటళ్లకు కూడా అంతే ప్రత్యేక స్థానం కల్పిస్తారని అందుకే అక్కడ హెూటళ్లకు ఆదరణ ఎక్కువగా ఉంటుందన్నారు. హెూటల్ మేనేజ్మెంట్ కోర్సులు పూర్తి చేసిన వారు విదేశాలతో పాటు మనదేశంలో కూడా స్వతహాగా హెూటల్లో నెలకొల్పి ఆహార ప్రియులను ఆకర్షిస్తున్నారన్నారు. హెూటల్ మేనేజ్మెంట్ కోర్సులు ఇదివరకు హైదరాబాద్ లాంటి పెద్ద పెద్ద నగరాలకే పరిమితమై ఉండేదని కానీ ప్రస్తుతం నిజాంబాద్ నగరంకు కూడా ఇక్కడున్న నిరుద్యోగులకు హెూటల్ మేనేజ్మెంట్ కోర్సులను అందివ్వడానికి నిర్వాహకులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. యు వి కాలేజ్ ఆఫ్ హెూటల్ మేనేజ్మెంట్ నిర్వాహకుడు సుజన్ కుమార్ భవిష్యత్తులో హెూటల్ మేనేజ్మెంట్ ఆఫ్ కాలేజీ రంగంలో మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే ఇందులో చదివే విద్యార్థులు ఆయా కోర్సులను శ్రద్ధగా నేర్చుకుని కళాశాలకు,జిల్లాకు మంచి పేరు




తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హుందాన్,డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి,మాజీ జెడ్పి చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు తదితరులు పాల్గొన్నారు.